W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
7-3-2025





# ఆధునిక రైతు బజార్ సిద్ధం

రైతులకు, వినియోగదారులకు మరింత అనుకూలంగా ఏర్పాట్లు

ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో తుది దశ పనులు

## ఖమ్మం భవిష్యత్తు ముగ్గురు చేతుల్లో..

- భట్టి విక్రమార్క విజయపథం.. తుమ్మల దీక్ష అభివృద్ధి లక్ష్యం
- పొంగులేటి ప్రణాళిక ప్రజలకు మనుగడ
- మంత్రుల ముసాయిదా ప్రగతికి కొత్త దారి

# ముగ్గురు మొనగాళ్లు



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఖమ్మం జిల్లాకు ఓ విశిష్టమైన స్థానం ఉంది. దశాబ్దాలుగా రాజకీయ పోరాటాలకు వేదికైన ఈ భూమి, ఇప్పుడు అభివృద్ధి మేళాన్ని మోగిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్ర మంత్రివర్గంలో ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు ముఖ్య నేతలు కీలక పదవులను పొందడం, జిల్లా రాజకీయాల్లోనే కాకుండా, రాష్ట్ర అభివృద్ధిలోనూ కొత్త మార్గాలను సృష్టించే అవకాశం కల్పిస్తోంది. మల్లు భట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రిగా, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు మంత్రులుగా బాధ్యతలు చేపట్టడం ఖమ్మం జిల్లా అభివృద్ధికి కొత్త ఊపునిచ్చే పరిణామంగా మారింది.

02


ఖమ్మం - మహా

## సత్తా ఉన్న ముగ్గురు నేతలు

- రాష్ట్రాభివృద్ధికి తమదైన ముద్ర వేసే సత్తా ఉన్న ఈ ముగ్గురు నేతలు, ఖమ్మం జిల్లాను కొత్త దిశగా నడిపించేందుకు విస్తృత కార్యాచరణను ప్రారంభించారు.
- అభివృద్ధి పరంగా కొంత వెనుకబడ్డ ఖమ్మం, ఇప్పుడు భారీ ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలుతో నూతన శకాన్ని ప్రారంభించబోతోంది.
- దశాబ్దాల అనుభవం, ప్రజలతో నిత్యం మమేకమయ్యే శక్తి, నూతన ఆలోచనలతో ముందుకు సాగే సంకల్పం కలిగిన ఈ ముగ్గురు నేతలు, జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు శ్రమిస్తున్నారు.

## నాలుగు లైన్ల రహదారికి డిప్యూటీ సీఎం శంకుస్థాపన

రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరణ



03

## మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించిన కార్పొరేటర్లు

శుద్ధి విధానాలను సమగ్రంగా అధ్యయనం



04

## సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించాలి

అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్



07



## ఖమ్మం జిల్లాకు అభివృద్ధి నూతన దశ

ఈ ముగ్గురు నేతలు కలసి, ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. జిల్లాలో రహదారుల విస్తరణ, కొత్త పారిశ్రామిక వాడల ఏర్పాటుకు చర్యలు, విద్యా రంగం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు, ఆరోగ్య సంరక్షణను మరింత సమర్థంగా అందుబాటులోకి తేనేందుకు నూతన కార్యాచరణ రూపొందించడం వంటివి వీరి ప్రణాళికలో భాగమయ్యాయి. రాజకీయంగా చూస్తే, 2024 ఖమ్మం జిల్లాకు ఓ ప్రత్యేకమైన సంవత్సరం. ఒకే జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు పాలకపక్షంలో కీలక హెూదాల్లో కొనసాగడం, జిల్లాకు అభివృద్ధి పరంగా ఎంతో కలిసొచ్చే అంశం. ఈ ముగ్గురు నేతల సమిష్టి శక్తి, జిల్లా అభివృద్ధిలో ఓ కీలక మలుపును తీసుకొస్తుందనే నమ్మకం ప్రజల్లో పెరుగుతోంది.ఇప్పటి వరకు అభివృద్ధిలో వెనుకబడిన అంశాలను గుర్తించి, వాటిపై నూతన ప్రణాళికలతో ముందుకు సాగుతున్న వీరి శ్రమ త్వరలోనే ఫలితమిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి భవిష్యత్తును మెరుగుపరిచేందుకు ఈ ముగ్గురు నేతలు చేసిన కృషి ఖమ్మం జిల్లా అభివృద్ధి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. “ముగ్గురు మొనగాళ్లు” వేసే ప్రగతి బాట, ఖమ్మం జిల్లాను అభివృద్ధి వైపు పరుగులు పెట్టించే మార్గసూచిగా నిలుస్తుంది.

# ముగ్గురు మొనగాళ్లు..!

### మల్లు భట్టి విక్రమార్క
### నిబద్ధత, అనుభవం కలిగిన ప్రజానాయకుడు

దశాబ్దాలుగా కాంగ్రెస్ భావజాలాన్ని నమ్ముకుని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న మల్లు భట్టి విక్రమార్క, ఉప ముఖ్యమంత్రి హెూదాతో మరింత బాధ్యతగా ముందుకు సాగుతున్నారు. దళితుల హక్కుల కోసం, సామాజిక సమత్వం కోసం ఆయన చేసిన పోరాటం విస్తృతంగా గుర్తింపు పొందింది. ఇప్పుడు తన అనుభవాన్ని ఉపయోగించి, తెలంగాణ రాష్ట్ర పాలనలో కీలక నిర్ణయాలను తీసుకోవడం, ముఖ్యంగా దళిత, గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేయడం కోసం ఆయన కృషి చేస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, తాగునీటి సమస్యలపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఖమ్మం జిల్లాలో సమగ్ర అభివృద్ధి కోసం కొత్త పథకాలను అమలు చేయడానికి కసరత్తు చేస్తున్నారు. అభివృద్ధి ప్రణాళికలు కేవలం నగరాలకే కాకుండా, గ్రామీణ ప్రాంతాలను కూడా ముందుకు తీసుకెళ్లేలా రూపొందించనున్నారు.

### తుమ్మల నాగేశ్వరరావు -
### అభివృద్ధి మంత్రిగా మరోసారి తన ప్రతిభ నిరూపణ

తుమ్మల నాగేశ్వరరావు పాలనాపరమైన అనుభవజ్ఞుడిగా, అభివృద్ధి మాంత్రికుడిగా పేరుగాంచిన నేత. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవాన్ని ఉపయోగించి, ఇప్పుడు మరింత సమర్థవంతంగా తన బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా రోడ్డు మార్గాల అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, మున్సిపల్ పరిపాలన వంటి అంశాలలో తన ప్రణాళికలను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. సురక్షితమైన తాగునీటి సరఫరా, వ్యవసాయానికి అవసరమైన ప్రాజెక్టులు, గ్రామీణ రహదారుల విస్తరణ వంటి అంశాల్లో తుమ్మల ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. పారిశ్రామికవాడల ఏర్పాటు, ఖమ్మం జిల్లాను ఆర్థికంగా మరింత శక్తివంతం చేసే విధంగా కొత్త అవకాశాలను సృష్టించేందుకు ఆయన ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

### పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి -
### యువతకు మార్గదర్శిగా అభివృద్ధి కి దిక్సూచి

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తక్కువ కాలంలోనే తనదైన ముద్ర వేసిన నేత. పార్లమెంటు స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ ప్రజలతో నిత్యం మమేకమై, వారి సమస్యలను ప్రత్యక్షంగా అర్థం చేసుకునే నేతగా ప్రఖ్యాతి పొందారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, మరింత చురుగ్గా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.గ్రామీణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో, యువతకు ఉపాధి అవకాశాలను పెంచే విధంగా కొత్త ప్రాజెక్టులు రూపొందిస్తున్నారు. వ్యవసాయ రంగానికి అవసరమైన మద్దతు, రైతుల సంక్షేమానికి ప్రత్యేక నిధుల కేటాయింపు, ఖమ్మం జిల్లాలో పరిశ్రమలను ఏర్పాటు చేయడం వంటి అంశాల్లో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా విని, వెంటనే వాటికి పరిష్కార మార్గాలు అన్వేషించడం పొంగులేటి రాజకీయ శైలికి ప్రత్యేకత.

# నాలుగు లైన్ల రహదారికి డిప్యూటీ సీఎం శంకుస్థాపన

## రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరణ



**ముదిగొండ, మార్చి -06, మహా:** ముదిగొండ నుంచి వల్లభి వరకు నాలుగు లైన్ల రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి గురువారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ముదిగొండ పట్టణ పరిధిలో ముదిగొండ నుంచి వల్లభి వరకు 5 కిలో మీటర్ల మేరకు ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల రహదారిని 28 కోట్ల రూపాయల ప్లాన్ నిధుల అంచనా వ్యయంతో నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ నిధులతో రహదారి విస్తరణతో పాటు డ్రైనేజి, ఫుట్ పాత్ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రోడ్లు, భవనాలు శాఖ ఎస్ఇ హేమలత, ఇఇ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి పొంగులేటి పర్యటన

## ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి

**కూసుమంచి, మార్చి 6, మహా:** రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేటి పర్యటనను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి కోరారు. విదేశి పర్యటనకు వెళ్ళి తిరిగి హైదరాబాద్ కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈనెల 7న ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో పర్యటిస్తున్నారని తెలిపారు. కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో ఉదయం 9.30గంటలకు సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి మంత్రి హాజరవుతున్నారని తెలిపారు. అలాగే ఉదయం 10.30గంటలకు కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు తుర్కగూడెం, కేశ్వాపురం, గోపాలరావుపేట గ్రామాల్లో సీసీ రోడ్ల శంఖుస్థాపన , ప్రారంభోత్సవంతో కార్యక్రమానికి , ఖమ్మం రూరల్ మండలంలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 1.30గంటలకు ఏదిలాపురం మున్సి పాలిటీ పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో, సత్యానా రాయణ పురంలో ఓ వివాహ కార్యక్రమానికి హాజరవు తారని తెలిపారు. టీఎన్జీవో కాలనీలో ఇటీవలే మృతి చెందిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు తక్కెలపల్లి శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రారంభిస్తారు. అనంతరం ఖమ్మం రూరల్ మండల ంలోని అరెంపుల, బారుగూడెం గ్రామాల్లో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కల్యాణ లక్ష్మి చెక్కుల కోసం వచ్చే ఆడబిడ్డలు, వారి తల్లిదండ్రులు తప్పకుండా ఒక రెవెన్యూ స్టాఫ్, ఆధార్ కార్డు తీసుకొని రాగలరు..



# డిప్లొమా కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించాలి

## చేనేత, జౌళి శాఖ ఏడి విజయలక్ష్మి

**ఖమ్మం, మార్చి -06:మహా:** తెలంగాణ రాష్ట్రంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లుమ్ టెక్నాలజి హైదరాబాదు నందు నూతనంగా మంజూరు కాబడిన చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్స్ లో 2025-26 సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం 60 సీట్లకు ప్రవేశం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కోర్సు ఆరు సెమిస్టర్లతో 3 సంవత్సరాల కాలవ్యవధి కలిగి ఉంటుందని, ఈ కోర్సులో శిక్షణ కోరే అభ్యర్థులు 10వ తరగతి, తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై, 2025 జూలై 1 నాటికి బి.సి., జనరల్ కేటగిరిలకు 23 సంవత్సరాలు, షెడ్యుల్ కులాలు, తెగల వారికి 25 సంవత్సరాల వయస్సు వరకు ఉండాలని తెలిపారు.కోర్సు చదువుటకు ఆసక్తి, అర్హత గల జిల్లాలోని అభ్యర్థులు 2025 ఏప్రిల్ మొదటి వారంలోగా హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యునివర్సిటి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు హిమజా కుమార్, ఓ.ఎస్.డి, సెల్ నెంబర్. 9030079242 నందు సంప్రదించాలని సహాయ సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే

**నేలకొండపల్లి, మార్చి 6 మహా:** మధ్యాహ్నం భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని మంగాపురంతండా లోని వివిధ పనులను పరిశీలించారు. తొలుత అమ్మ అదర్శ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నర్సరీలో మొక్కలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. కంపోస్ట్ షెడ్ ను సందర్శించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా. ఆయన మాట్లాడారు...పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుచికరమైన భోజనం అందించాలని కోరారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెనూ ను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నర్సరీలో మొక్కలను సంరక్షించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. చెత్త ను తడి, పోడి చెత్తగా వేరు చేయాలని పేర్కొన్నారు. పంచాయతీలో పన్నులు వసూలు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.



ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఎస్.రాధాకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నందిగామ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

**బోనకల్, మార్చి 6,మహా:** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో వై ఆర్ జి కేర్ లింకు వర్కర్ స్కీం వారి ఆధ్వర్యంలో మండలంలోని బోనకల్లు గ్రామంలో బస్టాండ్ సెంటర్ బ్రిడ్జి కింద పోలూరు రాము కళాబృందం, ప్రేమ కుమారి బృందాలచే పల్లె సుద్దుల కళారూపాల ద్వారా రేష్మి అవగాహన కార్యక్రమం కల్పించారు, ఈ కార్యక్రమంలో హెచ్ఐవి ఎలా వస్తుంది,రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన ఆట పాటల ద్వారా అవగాహన కల్పించారు,కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి ఎలా వస్తుంది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు రక్తదాన విశిష్టత సుఖ వ్యాధులు ఎలా ఉంటాయి? వాటి లక్షణాలు ఏఆర్వి మందుల యొక్క ప్రాధాన్యత అదేవిధంగా క్షయ వ్యాధి లక్షణాలు వాటికి ఎక్కడికి వెళ్తే తగ్గుతాయి తదితర అంశాల గురించి కళాకారులు కళారూపాల ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొని హెచ్ఐవి సుఖ వ్యాధులు మొదలుగు అంశాల పైన ప్రజలకు వివరించారు,వైఆర్జే కేర్ లింక్ వర్కర్ గోగుల వెంకటేశ్వర్లు,కళాకారులు పోలూరి రాము,ప్రేమకుమారి పల్లెసుద్దుల శ్రీను,మరాటి సత్యనారాయణ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని కార్పొరేటర్ల సందర్శన

## శుద్ధి విధానాలను సమగ్రంగా అధ్యయనం

- 50 లక్షల మంది ప్రజలకు సేవలు అందిస్తున్న అత్యాధునిక శుద్ధి కేంద్రం
- మురుగునీటి శుద్ధిలో విప్లవాత్మక మార్గదర్శకంగా నిలుస్తున్న పూణే కేంద్రం.
- శుద్ధి విధానాలను పరిశీలించిన బృందం
- నూతన ఆవిష్కరణలపై చర్చ



**ఖమ్మం - మహా:** ప్రముఖ నగరమైన పూణే మురుగునీటి శుద్ధిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంభిస్తూ డాక్టర్ నాయుడు మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని (115 ఎమ్ఎల్డీ) నిర్మించింది. టెక్నికల్ ఎక్స్పోజర్ విజిట్ ప్రోగ్రామ్ లో భాగంగా కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు ఈ కేంద్రాన్ని సందర్శించి, శుద్ధి విధానాలను సమగ్రంగా అధ్యయనం చేశారు. ఈ కేంద్రం 50 లక్షల మంది ప్రజలకు మురుగునీటి శుద్ధి సేవలు అందిస్తూ, ప్రక్షాళన అనంతరం నీటిని పునర్వినియోగానికి సిద్ధం చేసే అత్యుత్తమ విధానాలను అమలు చేస్తోంది. మురుగునీటిని శుద్ధి చేసి పునరుపయోగానికి అనువుగా మార్చే ఈ కేంద్రం, దేశంలోని ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

### శుద్ధి ప్రక్రియలో కీలక విడతలు

ఈ కేంద్రంలో ప్రవేశ ఛాంబర్, స్క్రీన్ కాలువ, వాయువు మిళితం చేసే ఛాంబర్, క్లోరిన్ మేళవింపు గది, మురుగు ఆవరణ తొలగింపు కేంద్రం, కుళ్ళించు గది, శుద్ధి అనంతర అవపాతం నిల్వ గది వంటి ప్రధాన విభాగాలున్నాయి. ఆధునికంగా రూపకల్పన చేసిన ఈ ప్రక్రియ ద్వారా మురుగునీటి శుద్ధిని అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.



### నిర్మాణ పురోగతిపై సమీక్ష

ప్రస్తుతం పూణేలో మిగతా శుద్ధి కేంద్రాల నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. 9 %డ% 11 విభాగాల్లో శుద్ధి విధానాలు కొనసాగుతుండగా, కొత్త కేంద్రాల నిర్మాణం మరింత వేగంగా సాగుతోంది. ప్రముఖ నాయుడు మురుగునీటి శుద్ధి కేంద్రం పూణేలోనే అతిపెద్దదిగా నిలుస్తూ, అధునాతన సాంకేతికతతో మురుగునీటి శు ద్ధిలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. ఈ సందర్శన ద్వారా మున్సిపల్ అధికారులు అధునాతన మురుగునీటి శుద్ధి విధానాలను అర్థం చేసుకొని, వాటిని తమ పట్టణాల్లో అమలు చేసే దిశగా చర్చించారు. శుద్ధి కేంద్రాల ప్రాముఖ్యత, అధునాతన విధానాల ప్రయోజనాలపై వారు విస్తృతంగా చర్చించడంతో ఈ పర్యటన అత్యంత ఫలప్రదమైంది.


### ఆధునిక సాంకేతికత - భవిష్యత్ నగరాభివృద్ధికి కీలకం

ప్రముఖ నగరాల్లో మురుగునీటి శుద్ధి అత్యంత కీలక అంశంగా మారుతున్న నేపథ్యంలో, పూణే నాయుడు శుద్ధి కేంద్రం ఆధునిక విధానాలను అవలంబిస్తూ దేశానికే మార్గదర్శకంగా నిలుస్తోంది. పరిశుభ్రతను పెంపొందించడం, నీటి పునర్వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి కీలక అంశాల్లో దేశంలోని ఇతర నగరాలు కూడా ఈ విధానాలను అనుసరించే అవకాశముంది.

# కాటమయ్య సేఫ్టీకిట్‌తో తప్పిన ప్రాణాపాయం

## తాటి చెట్టు ఎక్కి దిగుతున్న సమయంలో జారిపడిన గీత కార్మికుడు సురక్షితం





**బోనకల్, మార్చి 06,మహా:** మండలంలోని రావినూతలలో కల్లుగీత కార్మికుడు బంధం గోవిందు (65) బుధవారం ఉదయం పదకొండు గంటల సమయంలో తాటిచెట్టు ఎక్కి దిగుతున్న సమయంలో కాలుజారి కింద పడిపోయే పరిస్థితి ఏర్పడింది.అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే గౌడన్నలకు వారి రక్షణ కోసం కాటమయ్య సేఫ్టీ కిట్ పంపిణీ చేయడం జరిగింది,గోవిందు ప్రతిరోజు మాదిరిగానే నేడు కాటమయ్య కిట్టు ధరించి కల్లు గీసేందుకు వెళ్లడంతో చెట్టుపై నుండి జారిన అతనికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. గమనించిన గ్రామస్థులు,సమీపంలోని రైతులు వెంటనే స్పందించి గోవిందును సురక్షితంగా కాపాడారు. కాటమయ్య సేఫ్టీ కిట్ ఉపయోగించడంతో ప్రాణహాని, అంగవైకల్యం వంటి ప్రమా దాలు తప్పాయని అక్కడికి వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు,కల్లుగీత కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి కాటమయ్య సేఫ్టీ కిట్లు పంపిణీ చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# అధికార యంత్రాంగం గ్రామసభలు మర్చిపోకండి

**కామేపల్లి మార్చ్ 6 (మహా):** మండలంలో ఆరు పథకాల అంతే తేలట్లేదు ఎవరు అర్హులు ఎవరు అనర్హులు తెలవదు అధికారులు గ్రామసభలు పెట్టరు వాళ్ల రాజ్యం వాళ్లదే మండలంలో ఇందిరమ్మ ఇంటి కల పేదల పాలిట శాపంగా మారింది కొత్త రేషన్ కార్డులు ఎవరికి వచ్చాయో పూర్తిగా సమాచారం తెలవని దుస్థితి ఇందిరమ్మ భరోసా ఏం జరుగుతుందో తెలవని పరిస్థితి ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరు పథకాల అమలులో భాగంగా గ్రామసభ నిర్వహించారు అట్టి గ్రామ సభలో లబ్ధిదారుల అర్హుల జాబితా ప్రవేశపెట్టారు ఆ సందర్భాల్లో గ్రామ సభలో రసాభాసగా మారడంతో సభలను వాయిదా వేయడం జరిగింది మళ్లీ గ్రామసభలు ఎప్పుడు జరుగుతాయి అర్హులు జాబితా కోసం ప్రజలు ఎదురుచూపులు ఎండమావిగా మారింది గత అర్హత జాబితాలో అనర్హులు ఉన్నందున అర్హులు ఆగ్రహం వ్యక్తం చేశారు అసలు లబ్ధిదారులు ఎవరో ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది గ్రామాల్లో పంచాయతీ అధికారులు గ్రామసభలు నిర్వహించకుండా గుట్టుచప్పుడు పిజ్జా గ్రామసభ తీర్మానాలు లేకుండా వారు ఉన్నతాధికారులకు తీర్మాన నివేదిక అందించారు నివేదికలోని అంతిమ జాబితాను మండల అధికారి యంత్రాంగం మసిపూసి మారేడు కాయ చేస్తున్న చందం కనిపిస్తుంది ప్రభుత్వ అధికారులు రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన గ్రామసభలు నిర్వహించుకుండా నిర్వీర్యం చేస్తున్నారు అధికారులు స్పందించి ఇకనైనా గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అభివృద్ధి అవగాహన కల్పించి ఆరు పథకాలు అమలులో పారిదర్శకత పాటించాలని ప్రజలు కోరుకుంటున్నారు

# తెలంగాణ లో ఇవే ఫలితాలు పునారావృతం

## ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ విజయోత్సవ సంబురాలు



**నేలకొండపల్లి, మార్చి 6 మహా:** రానున్న ప్రతీ ఎన్నికలలో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల లో విజయం సాధించిన సందర్భంగా గురు వారం మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తెలంగాణ లో ఇవే ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు, మేధావులు బీజేపీ కి అండగా నిలిచారని అన్నారు. కాంగ్రెస్ కు సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. రానున్న అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ కు పరాజయంతప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణారావు, దుర్గారావు, షేక్ షర్ఫుద్దీన్, సూరేపల్లి జ్ఞానరత్నం, కళ్యాణం నాగేశ్వరరావు, దివాకర్, అడపాల శ్రీను, వీరబాబు, కంటి లక్ష్మినారాయణ, గోపి, హర్షవర్ధన్, గెల్లా నాగసాయి, కందరబోయిన గోపి, ఎలిగేటి వెంకటేష్. క్రాంతి, గిరి పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
7-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

## ప్రజా సమస్యల పై పోరాటాలకు సిద్ధం కండి



**కూసుమంచి, మార్చి 6, మహా:** రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల కొరకు పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సిపిఎం నాయకులకు, కార్యకర్తలకు సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో బిక్కసాని గంగాధర్ అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని చెప్పి ,నేటికీ సంవత్సరం కాలం గడిచిన ఇంతవరకు 6 గారెంటీలు ఎక్కడ సరిగ్గా అమల్లో లేవని, ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం 6 గ్యారంటీలను అమలు చేయాలని,ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, కర్ణబాబు, గన్యనాయక్, వెంకటేశ్వరరావు, వీరారెడ్డి, శ్రీను, వెంకన్న, నరసింహారావు, వెంగళరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయం



**బోనకల్,మార్చి06,మహా:** తెలంగాణలో రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించడంతో ఆ పార్టీ మండల నేతల్లో సంబరాలు అంబరాన్ని తాకాయి.ఒక టీచర్స్ ఎమ్మెల్సీ, ఒక పట్టభద్రుల స్థానాల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేయడంతో బిజెపి మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ ఆధ్వర్యంలో గురువారం బాణసంచాలు కాల్చి తమ ఆనందం వ్యక్తం చేశారు. మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ మాట్లాడుతూ ఈ ఎన్నికలతో పాలకపక్షంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బయటపడిందని,తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని,రానున్న ఎన్నికల్లో తెలంగాణలో ప్రధాని మోడీ ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమన్నారు,తెలంగాణలో పాలకులు మారిన,ప్రభుత్వాలు మారిన ప్రజల జీవితాల్లో మార్పు రాలేదని మౌనిక సురేష్ ఎద్దేవా చేశారు. బిజెపి నాయకులు తాళ్లూరు సురేష్,జంపాల రవి,కలసాని పరశురాం,పాపినేని రామోహన్ రావు,మందపల్లి పాపరావు,వజ్రాల మల్లాచారి తదితరులున్నారు.

## గోపాలరావుపేటలో తిరు కళ్యాణ మహోత్సవ వేడుకలు



**కూసుమంచి, మార్చి 6 మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు పంచాయతీ పరిధిలోని గోపాలరావుపేట గ్రామంలో ఈనెల 8 నుంచి 9 వరకు రెండు రోజులపాటు శ్రీ సీతారామాంజనేయ స్వామి(సంతాన సీతారామ) 21వ వార్షికోత్సవ తిరు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ ప్రతిష్టాపకులు ఇంటూరి శేఖర్ రావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 8న ఉదయం 5:30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు సుందరకాండ శ్రీనివాసరావు టీం తో శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం, సంకీర్తన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈనెల తొమ్మిదిన శ్రీరామ తారక మంత్ర సహిత లక్ష్మీనరసింహ హోమం, పూర్ణాహుతి, పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం 12:30 గంటలకు స్వామివారికి ఎస్.బి. రఘునాథచార్యులు, ముడుంబ శ్రీమన్నారాయణ చార్యులు ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలు హాజరుకావాలని కోరారు.

## ఖమ్మం కొత్త బస్టాండ్‌లో పాత పార్సెల్ వేలం

**ఖమ్మం, మార్చ్ 06, మహా:** ఖమ్మం కొత్త బస్టాండ్‌లోని కార్గో పార్సెల్ కౌంటర్ వద్ద కాలపరిమితి దాటిన, వినియోగదారులు తీసుకెళ్లని వస్తువులను వేలం వేయనున్నట్లు టీఎస్ఆర్టీసీ ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల లాజిస్టిక్ మేనేజర్ వి. రామారావు ప్రకటించారు. ఈ బహిరంగ వేలం మార్చి 12న ఖమ్మం కొత్త బస్టాండ్ కార్గో ఆవరణంలో ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమవుతుంది. వేలంలో పాల్గొనదలచిన వారు ముందస్తు డిపాజిట్ చెల్లించాల్సిన అవసరం లేదని, ఆసక్తిగల ప్రతి ఒక్కరికీ ఈ వేలంలో పాల్గొనడానికి అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల వదిలిపోయిన లేదా తీసుకెళ్లని పార్సెల్ లను వేలం వేయడం ద్వారా ఆర్టీసీ లాజిస్టిక్ విభాగం తన సేవలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వేలం ద్వారా ప్రయోజనం పొందేలా ఆసక్తిగల వ్యక్తులు పాల్గొనాలని సూచించారు.

# కామన్ సర్వీస్ సెంటర్లతో ప్రజలకు విస్తృతంగా సేవలు

### జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ



**ఖమ్మం, మార్చి -06:మహా:** కామన్ సర్వీస్ సెంటర్లతో ప్రజలకు విస్తృతంగా సేవలు అందుతాయని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. గురువారం జిల్లా రెవెన్యూ అధికారిణి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ వర్క్ షాప్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ అభివృద్ధి గ్రామ స్థాయిలో తీసుకుని వెళ్లేందుకు, గ్రామాలలో డిజిటల్ సేవలు మెరుగుపరచడానికి, ఆర్థిక ప్రగతి ఈ గవర్నెన్స్ అందించేందుకు కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దేశంలోని 10 జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఈ కార్యక్రమం అమలు చేస్తుండగా, మన ఖమ్మం జిల్లా ఇందులో ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఖమ్మంలోని 589 గ్రామ పంచాయతీ లలో ఇప్పటికే 434 కామన్ సర్వీస్ సెంటర్ లు ఏర్పాటు చేసి డిజిటల్ సేవలు అందిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో మిగిలిన 155 గ్రామాలలో సైతం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళా సంఘాలచే కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశామని, 68 మంది స్వశక్తి మహిళా సంఘాలను గుర్తించామని, మిగిలిన సెంటర్లకు ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 155 గ్రామాలలో కామన్ సర్వీస్ సెంటర్లను మహిళలకు కేటాయించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మహిళా శక్తి క్రింద స్త్రీ టీ బ్రాండ్ ఏర్పాటు చేసి మంచి విజయం సాధించామని తెలిపారు. ఎస్.పి.వి %డ% హెడ్ జి2సి డా. విఘ్నేష్ స్వర్ణ మోహన్ మాట్లాడుతూ, ప్రజలకు సహాయార్థంగా ఉండేందుకు కామన్ సర్వీస్ సెంటర్ పని చేస్తుందని, కామన్ సర్వీస్ సెంటర్లలో రెండు కంప్యూటర్లు ఉండాలని, దివ్యాంగులు సైతం వినియోగించుకునేలా ర్యాంప్ ఏర్పాటు చేయాలని, ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలు తెలిసేలా బోర్డు పెట్టాలని అన్నారు.

## మహిళా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

**నేలకొండపల్లి, మార్చి 6 మహా:** మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం మండలంలోని మోటాపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్యోతి అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ మహిళా సాధికారత, స్వేచ్ఛ, సమానత్వం సాధించే లక్ష్యంగా ప్రతి ఏటా మార్చి 8వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో గత అనేక ఏళ్లుగా జరిపిన పోరాటాల ఫలితంగా కొన్ని సమస్యలు పరిష్కరించుకోగలిగిన అనేక సమస్యలు మహిళలను నిత్యం వేధిస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ విధానాల ఫలితంగా నేటి ఆధునిక సమాజంలో కూడా మహిళలపై నిత్యం దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, గృహహింస పెరిగిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలపై మహిళలంతా చైతన్యవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి బలుసు ప్రమీల, నాయకురాలు జ్యోతి, వీరమ్మ, పద్మకుమారి, సరస్వతి, వాణి, వెంకటమ్మ, శౌర్య, రుక్మిణి, సరోజినీ, సక్కుబాయి పాల్గొన్నారు.



## 9న జరిగే నెల నెల వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**నెలకొండపల్లి, మార్చి 6 మహా:** ఈనెల 9వ తేదీన ఆదివారం నేలకొండపల్లి సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) సేవా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగే నెల నెల వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సేవా కమిటీ కన్వీనర్ ఎటుకూరి రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో బీపీ షుగర్ తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ మెడిసిన్), డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్ ఎంబిబిఎస్ రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు రెండు, మూడు రోజులు ముందుగానే చేయించుకుని రిపోర్టులు తీసుకొని వైద్య శిబిరానికి రావాలన్నారు. బీపీ షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని సూచించారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరింత సమాచారం కొరకు 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కెవి రామిరెడ్డి, కట్టెకోల వెంకన్న పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
7-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఆధునిక రైతు బజార్ సిద్ధం

## రైతులకు, వినియోగదారులకు మరింత అనుకూలంగా ఏర్పాట్లు

- ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో తుది దశ పనులు
- అన్ని వసతులతో సరికొత్త మార్కెట్ కేంద్రంగా రూపుదిద్దుకున్న రైతు బజార్
- వర్షాకాలానికి తట్టుకునే మౌలిక సదుపాయాల ఏర్పాటు

**ఖమ్మం - మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 44వ డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న కొత్త రైతు బజార్ తుదిదశ పనులను ఇంజనీరింగ్ అధికారులు ఈరోజు పరిశీలించారు. పాత బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ మార్కెట్ ఖమ్మం నగరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే రైతులకు, వినియోగదారులకు అనుకూలంగా ఉండేలా అన్ని వసతులతో అభివృద్ధి చేయబడుతోంది. ప్రత్యేకంగా రైతులు తమ కూరగాయలు, ఆకుకూరలు సులభంగా విక్రయించేందుకు, ప్రజలు మరింత సౌకర్యంగా కొనుగోలు చేయడానికి మార్కెట్‌ను తీర్చిదిద్దుతున్నారు. పాత బస్టాండ్ సమీపంలో ఉండటం వల్ల ఈ రైతు బజార్‌కు మంచి ఆదరణ లభించే అవకాశముంది. నగరంలోని ప్రధాన రహదారులకు అనుసంధానంగా ఉండటంతో పాటు, ఆసుపత్రులు, కాలేజీలు, వాణిజ్య సముదాయాలు సమీపంలోనే ఉండటం వినియోగదారుల రాకపోకలను మరింత పెంచే అవకాశం కల్పిస్తోంది. ఈ రైతు బజార్ ద్వారా ఖమ్మం చుట్టుపక్కల గ్రామాల రైతులు తక్కువ ఖర్చుతో స్వయంగా వచ్చి విక్రయాలు చేసుకునే అవకాశం పొందుతున్నారు. ఈ రైతు బజార్‌లో విక్రేతలు, వినియోగదారులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా అన్ని వసతులను అందుబాటులోకి తీసుకువచ్చారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. మార్కెట్‌కు వచ్చే రైతులు, వినియోగదారుల కోసం తాగునీటి పాయిప్ లైన్లు ఏర్పాటు చేశారు. వర్షపు నీరు నిలువకుండా మార్కెట్ అంతా సిమెంట్ ఫ్లోరింగ్ చేయడంతో



పాటు, మురుగు కాలువలను ఏర్పాటు చేశారు. మార్కెట్ ప్రాంగణంలో రాత్రి పూట జంతువులు ప్రవేశించకుండా చుట్టూ గట్టి గోడ, గేట్లు ఏర్పాటు చేశారు. నిత్యం పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారుల గది ఈ రైతు బజార్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారుల కోసం ప్రత్యేకంగా కార్యాలయం ఏర్పాటు చేశారు. విక్రయదారులకు అవసరమైన అనుమతులు, ఇతర సదుపాయాలు ఇక్కడే అందుబాటులో ఉంటాయి.

### తుదిదశకు చేరుకున్న నిర్మాణ పనులు

రైతు బజార్ నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. మార్కెట్ ప్రాంతాన్ని పటిష్ఠంగా అభివృద్ధి చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణను ముమ్మరం చేశారు. ఇక్కడ రైతులు కూరగాయలు విక్రయించేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. బజార్‌లో మౌలిక వసతులన్నీ రైతులు, వినియోగదారులకు అనుకూలంగా ఉండేలా తీర్చిదిద్దుతున్నారు.

# గుండెపోటుతో మహిళ మృతి



**బోనకల్, మార్చి 06, మహా:** గుండె పోటుతో ఓ మహిళ మృతి చెందిన ఘటన బోనకల్ మండలంలో ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం.. బోనకల్ మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన కంచర్ల ఎంకమ్మ గురువారం ఉదయం గుండెలో నొప్పి ఉంది అంటూ ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందినట్లు చెప్పారు.ఎంకమ్మ మృతికి పలువురు సంతాపం తెలిపారు.

# సమాజ పురోగమనంలో మహిళల పాత్ర కీలకం




**ఇల్లెందు మార్చి 6, మహా:** సమాజ పురోగతిలో మహిళల పాత్ర కీలకం అని జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు.గురువారం బాలికల వసతి గృహంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. జడ్జి పాల్గొని మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు చైతన్యవంతం వైపు పయనిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారత సాధించినప్పుడే మనకు ఒక గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. మహిళల హక్కుల కోసం ఎన్నో చట్టాలు ఏర్పాటు చేయబడ్డాయని వాటిని తెలుసుకొని చట్టపరంగా న్యాయపరంగా మన హక్కుల కోసం పోరాటం చేయవచ్చని అన్నారు. మహిళలు ఇప్పుడిప్పుడే అన్ని రంగాలలో రాణిస్తున్నారని వారి చైతన్య స్ఫూర్తి తో మహిళలు ముందుకు సాగి రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో పురోభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవి నాయక్, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ



**ఇల్లెందు మార్చి 6,మహా:** పట్టణం లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం లో వసతులు విద్యార్థులకు అమలు చేస్తున్న మేను ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోనీ మంచిగా చదువుకోవాలని కోరారు. కష్ట పడి చదివితే మంచి భవిష్యత్ దొరుకుతుందని అందుకు నేటి నుండే పున్నాది వేసుకోవాల న్నారు.వసతి గృహం లో ఏవైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.ఇందులో పనిచేస్తున్న సిబ్బంది విద్యార్థుల పట్ల బాధ్యత గా వుండాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.ఈ కార్యక్రమం లో వార్డెన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణా శిబిరం

**ఖమ్మం, మార్చ్ 06, మహా:** ప్రకృతి విపత్తులు, అనూహ్య ఘటనలు సంభవించినప్పుడు సమర్థవంతమైన సహాయ చర్యలు అందించేందుకు సిద్ధంగా ఉండే వాలంటీర్ల తయారీ అవసరం. ఈ క్రమంలో, ఖమ్మం జిల్లా టేకులపల్లి మహిళాప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో "ఆపదమిత్ర" వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు, తక్షణ సహాయ చర్యలు తీసుకోవడానికి వీరికి విభిన్న అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.గురువారం టేకులపల్లిలోని మహిళా ప్రాంగణంలో "ఆపదమిత్ర" వాలంటీర్ల శిక్షణా శిబిరాన్ని జిల్లా కలెక్టర్ అధికారికంగా ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమం, సహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వాలంటీర్లను సిద్ధం చేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా, వరదలు, భూకంపాలు, పెనుప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రాథమికంగా అవగాహన కల్పించనున్నారు.



# యువకుడు ఆత్మహత్య

**నేలకొండపల్లి, మార్చి 26 మహా:** ఉరేసుకుని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన సీ.హెచ్.వీరబాబు (35) గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనారోగ్యం కారణాల వలన మనస్థాపం చెంది ఆత్మహత్య కు పాల్పడినట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో పోస్టుమార్టం ను నిర్వహించారు.

# నిత్యం నిర్బంధాల జీవిత గడిపిన రవన్న




**కారేపల్లి, మహా:** పేదల కోసం నిత్యం నిర్బంధాల జీవితాన్ని రాయ సుభాష్‌చంద్రబోస్ (రవన్న) గడిపారని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై.ప్రకాశ్ అన్నారు. గురువారం మాధారంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసి, హరిజన, గిరిజన, కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళ సమస్యలపై 50 ఏండ్లు అజ్ఞాత జీవితం గడిపి త్యాగజీవి అని కొనియాడారు. నిత్యం ప్రజాక్షేమానికి పరితపించే ఆదర్శ నేత రవన్న ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచారాన్నరు. రవన్న 9వవర్ధంతిని ఈనెల 11న ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఎన్డీ నాయకులు కోయల శ్రీనివాస్, కావేటి నాగేశ్వరరావు,గడ్డం వెంకన్న, నరేష్, ఎర్రయ్య, ప్రసాద్, హరీష్, నరసింహరావు, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
7-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## ఇంటర్ పరీక్షలకు 10 మంది గైర్హాజరు

**కారేపల్లి, మహా:** ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు కారేపల్లి లోని రెండు పరీక్ష కేంద్రాలలో 423 మందికి 413 మంది హాజరైనారు. 10 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపర్నిటెండెంట్లు ఎం.వనిత, మురళి లు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని వారు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

## ఘనంగా తిరుపతమ్మ, గోపయ్య స్వామి కళ్యాణ వేడుకలు



**కామేపల్లి,మార్చి 6(మహా ):** మండల పరిధిలోని తాళ్లగూడెం గ్రామంలో తిరుపతమ్మ దేవాలయం వద్ద తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. దేవాలయం లో ఉత్సవ విగ్రహాలకు అర్చకులు ప్రసాద్, సేవకులు పెరుగు అచ్చయ్య ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు సాయంత్రం తిరుపతమ్మ గోపయ్య సమేత ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

## రెండు మండలాల పంచాయతీ కార్యదర్శుల సమీక్షా సమావేశం




**బోనకల్,మార్చి06,మహా:** జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత మండల పరిషత్ కార్యాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు చింతకాని,బోనకల్ పంచాయతీ కార్యదర్శిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.మార్చి 20 వరకు ఇంటి పన్నుల వసూళ్లు 100 శాతం పూర్తి చేయాలని,ట్రేడ్ లైసెన్సులు గ్రామపంచాయతీ పరిధిలో షాపులన్నింటికీ లైసెన్సులు తీసుకొన్న వాటికి రెన్యువల్ చేయించాలని సూచించారు,వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా అన్ని గ్రామపంచాయతీల్లో చలివేంద్రములు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీలలో ఎక్కడ నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవలన్నారు,ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్ కింద అందరికీ గ్రామ పంచాయతీల వారీగా ఎల్ఆర్ఎస్ వెంటనే పూర్తి చేయాలని పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో రురావత్ రమాదేవి,ఎంపీవో వివిఎస్ శాస్త్రి,చింతకాని ఎంపీఓ పర్వీన్ కైసర్,మండలం కంప్యూటర్ ఆపరేటర్లు సమావేశంలో పాల్గొన్నారు.

## రాన్నది తెలంగాణలో బిజెపి ప్రభుత్వం

**కామేపల్లి మే 6 (మహా ):** తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వం మేఅని కామేపల్లి మండల పార్టీ అధ్యక్షులు జర్పుల రామారావు అన్నారు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రావడానికి నిదర్శనం రాష్ట్రములో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే ఉదాహరణ అని సూచించారు ప్రజలు టిఆర్ఎస్ విస్మరించి గత ఎన్నికల్లో ఓడించారని ఏదో మేలు చేస్తుందని కాంగ్రెస్ నుగెలిపిస్తే సంవత్సరం కాలంలో ప్రజలకు ఓడమల్లన్న బోడ మల్లన్న సిద్ధాంతం చూపెట్టారని అందుకే ప్రజలు చైతన్యవంతులు బిజెపివైపు ముగ్గు చూపుతున్నారని అన్నారు ప్రజలు పార్టీపై ప్రేమ చూపడం ఆనందదాయకమని అన్నారు ఈ సమావేశంలో పార్టీ నాయకులు భాగం రంగారావు భూక్యా శ్రీనివాస్ పాల్గొన్నారు

## హ్యాపీ హెూమ్ అపార్టుమెంట్ స్కాం

**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరంలో మరో రియల్ ఎస్టేట్ మోసం వెలుగుచూసింది. హ్యాపీ హెూమ్ అపార్టుమెంట్ పేరిట అభివృద్ధి చేస్తామన్న నెపంతో కోట్ల రూపాయలు వసూలు చేసి మోసం చేసిన ఘటనలో, ఖమ్మానికి చెందిన పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకట నారాయణపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుల ఫిర్యాదుతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల పరిధిలో సర్వే నంబర్ 546లో 2021లో హ్యాపీ హెూమ్ అపార్టుమెంట్ పేరిట ప్రాజెక్ట్ ప్రకటించారు. 24 నెలల్లో నిర్మాణం పూర్తి చేసి అపార్టుమెంట్లు అప్పగిస్తామని చెప్పి ముందస్తు చెల్లింపులు వసూలు చేశారు. అయితే, వాస్తవానికి ఎలాంటి నిర్మాణం ప్రారంభం కాలేదు. ఈ వ్యవహారంపై ఖమ్మం రూరల్ మండలం ఏదులపూరానికి చెందిన మారుపాక వెంకట చారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులు, ఈ కుంభకోణానికి సంబంధించి ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో వెంకట నారాయణపై కేసు నమోదు చేశారు. పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేయగా, మరిన్ని బాధితులు బయటకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ప్రజలు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించాలి

## అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్



**మహా భద్రాచలం:** శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, మహా పట్టాభిషేకం మహెూత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు వారికి కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించి కళ్యాణ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యేలా చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహెూత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏప్రిల్, 6, 7 న మిథిలా స్టేడియంలో జరుగు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం,పట్టాభిషేకం మహెూత్సవాలు జరగడానికి నెల రోజుల సమయం ఉన్నందున అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అప్పగించిన పనులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.భక్తులకు ఆన్లైన్ ద్వారా 75% టిక్కెట్లు కేటాయించాలని, 25 శాతం మాన్యువల్ గా అందుబాటులో ఉంచుకోవాలని దేవస్థానం ఈవో కు సూచించారు. కళ్యాణం మరియు పట్టాభిషేకం విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని, విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని,

మంచినీటి సరఫరా విషయంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.మిథిలా స్టేడియంలో పర్మినెంట్ గా మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డబ్ల్యూఎస్, దేవస్థానం డి ఈ కు సూచించారు. వాహనాల పార్కింగ్ విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ భద్రత ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని కోరారు.24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, దేవస్థానంలో మరియు ప్రసాదం కౌంటర్లలో అమ్మే లడ్డూలను కూడా తనిఖీ చేసి సర్టిఫికెట్ అందించిన తర్వాతనే అమ్మకాలు జరిపే విధంగా చూడాలని అన్నారు. తలంబ్రాలు, ప్రసాదం పంపిణీ విషయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, గతం కంటే ఈసారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు, ప్రసాదం అందే విధంగా చూడాలని దేవస్థానం ఈవో కి ఆదేశించారు. కళ్యాణం వీక్షించడానికి ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి శాఖ అధికారులు మూడు హెలిపాడ్లను తయారు చేయించి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి ఏ పి ఓ రాహుల్, ఎస్ పి రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి రోహిత్ రాజ్, డిఆర్ డి ఓ విద్యాచందన, ఆర్డీవో దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీవో మధుసూదన్,దేవస్థానం ఈవో రమాదేవి మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థులకు మహర్దశ



**ఖమ్మం - మహా:** విద్య అనేది సమాజ పురోగతికి పునాది. అయితే, అణగారిన తరగతులైన బీసీ విద్యార్థులు ఎన్నాళ్లుగానో తగిన వసతులు లేక, శిథిలావస్థలో ఉన్న హాస్టళ్లలో అవస్థలు పడుతూ ఉన్నారు. నాణ్యమైన విద్యకు అవసరమైన సౌకర్యాలు లేక, అభ్యాసానికి అనువైన వాతావరణం లేక, అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ఫలితంగా ఖమ్మం జిల్లాలో మూడు బీసీ వెల్ఫేర్ హాస్టల్ భవనాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒక్కో భవనానికి రూ. 3 కోట్ల చొప్పున రూ. 9 కోట్ల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆధునిక హంగులతో, విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులతో కొత్త భవనాలు నిర్మించనున్నారు.ఈ హాస్టల్ భవనాలు ఖమ్మం జిల్లాలో బీసీ విద్యార్థుల విద్యా జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించనున్నాయి. ఈ నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైనది. సంక్షోభంలో ఉన్న హాస్టళ్లను పూర్తిగా పునరుద్ధరించి, విద్యార్థులకు ఆధునిక వసతులతో కూడిన భద్రమైన వసతి అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా తుమ్మల నాగేశ్వరరావు తీసుకుంటున్న ఈ నిర్ణయం, బీసీ విద్యార్థుల విద్యా ప్రగతికి బలమైన బాటవేయనుంది. ఖమ్మం జిల్లా అనేక మేధావులను సమాజానికి అందించిన పుణ్యభూమి. అయితే, బీసీ విద్యార్థులకు ఉన్న హాస్టళ్ల పరిస్థితి శోచనీయంగా ఉండేది. వసతుల లేమి, అధ్వాన్న పరిస్థితుల కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని గమనించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హాస్టళ్లను పునరుద్ధరించి, ఆధునిక హంగులతో సరికొత్త భవనాలను నిర్మించేందుకు కృషి చేశారు. అధికారులతో పలు సమీక్షలు నిర్వహించి, ప్రభుత్వానికి విన్నపాలు పంపించి, ఖమ్మం జిల్లాలో మూడు బీసీ హాస్టళ్లకు రూ. 9 కోట్ల నిధులను మంజూరు చేయించారు.

ఈ క్రమంలో ఖమ్మం నగరంలోని ముస్తఫానగర్, జహీర్‌పురా, అలాగే రఘునాథపాలెం మండలం వెంకటాయపాలెంలో మూడు హాస్టల్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ భవనాల నిర్మాణం పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉత్తమ వసతులు, సురక్షితమైన వాతావరణం, పౌష్టికాహారంతో కూడిన భోజన వసతి, ఆధునిక సదుపాయాలు లభించనున్నాయి.

FOLLOW: @ANNTELUGU
7-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## ఆకాశంలో అద్భుతం..

**కూసుమంచి-మహా:** ఆకాశంలో అద్భుతం కనిపించింది.. నింగి మొత్తం నిప్పు మాయమైంది.. ఆకాశమంతా అగ్ని గోళమైంది.. ఎప్పుడు కనిపించని విధంగా మండే నిప్పు ఖనిక అకాశంలో ఎగిరినట్లుంది.. కుడిఎడమలో నీలిరంగులో.. మధ్యలో ముదురు ఎరుపు రంగు.. వాటిని కమ్మేసిన నలుపు రంగు.. వాటి కింద నక్షత్రాల తరహాలో వీధి దీపాలు.. వాటి పైన వెలుగులు విరజిమ్మే చందమామ, అహా.. ఎంత అద్భుత అశ్చర్యదృశ్యమో..? చూసేందుకు కండ్లు సరిపోలేదంటే నమ్మాల్సిందే.. అంత అందమైన దృశ్యాన్ని ఓ యువకుడు తన పోన్ లో బంధించి, మహా విలేకరి కి పంపించాడు.. ఈ దృశ్య మాలిక ప్రజలను కట్టిపడేసింది..

# ఖమ్మం కల్లూరు ఐకెపి కేంద్రంలో భారీ అవినీతి కుంభకోణం

**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లా కల్లూరు ఐకెపి కార్యాలయంలో కోట్ల రూపాయల అవినీతి కుంభకోణం కదిలింది. గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న అక్రమాలు ఆడిట్లో బహిర్గతమయ్యాయి. డ్వాక్రా మహిళలు చెల్లించిన రుణాలు స్త్రీనిధి ఖాతాలకు చేరకపోవడం, ఇంకా వారి పేర్ల మీద లక్షల్లో అప్పులు మిగిలిపోవడం వంటి విషాదకర అంశాలు వెలుగు చూశాయి. అనుమానాస్పద లావాదేవీల నేపథ్యంలో ఏపీఎం రాంబాబు ప్రత్యేక తనిఖీలు చేయించగా, భారీ స్కాం వెలుగు చూసింది. అధికారిక విధుల్లో చేరిన వెంటనే అవినీతిపై యుద్ధం ప్రకటించిన ఆయన, తనిఖీలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. కల్లూరు ఐకెపి కార్యాలయంలో నిర్వహించిన ప్రాథమిక ఆడిట్‌లోనే భారీ అవకతవకలు బయటపడ్డాయి. ఒక క్లస్టర్‌ను ప్రత్యేకంగా పరిశీలించగా, కోట్ల రూపాయల స్త్రీనిధి నిధులు అసలైన లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాకుండా, మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లినట్లు తేలింది. దీంతో రంగంలోకి దిగిన ఏపీఎం రాంబాబు, మరిన్ని వివరాలను సేకరించేందుకు కృషి ప్రారంభించారు. డ్వాక్రా మహిళలు బ్యాంకులకు చెల్లించిన రుణాలు వారి ఖాతాల్లో స్త్రీనిధిగా నమోదుకావడం లేదు. కానీ, మరోవైపు వారి పేర్లపై వేలల్లోనే కాదు, లక్షల్లో అప్పులు కొనసాగుతున్నాయి. దీని వల్ల మహిళలు నష్టపోయిన విషయాన్ని అధికారులు గుర్తించారు. తీరా చూస్తే, ఈ డబ్బు ఎక్కడికి వెళ్ళిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారులు నిర్వహించిన ప్రాథమిక తనిఖీల్లోనే గత పదేళ్లుగా కొనసాగుతున్న అవినీతి జాడలు కనిపించాయి. వివిధ మోసాల ద్వారా డ్వాక్రా మహిళలను మోసగించి, స్త్రీనిధి నిధులను కొందరు లబ్దిదారులుగా మారిన ఐకెపి సంబంధిత అధికారులు స్వాహా చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### అధికారులపై కఠిన చర్యలు తప్పవా?

ఈ అవినీతి కేసులో పాలుపంచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత మహిళలు డిమాండ్ చేస్తున్నారు. ఇంత పెద్ద కుంభకోణం ఏకంగా పదేళ్లుగా ఎలా సాగిందన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం అధికారులపై ఉంది. ఏపీఎం రాంబాబు చేపట్టిన సమగ్ర దర్యాప్తుతో మరిన్ని సంచలన నిజాలు వెలుగు చూడనున్నట్లు తెలుస్తోంది.

### తీవ్ర దర్యాప్తుతో మరిన్ని నిజాలు వెలుగు చూడనున్నాయా?

ప్రస్తుతం ఈ కేసులో మరిన్ని వివరాలు బయటకు రావాల్సి ఉంది. ప్రభుత్వ నిధులను కాజేసిన వ్యక్తులు ఎవరు? ఎవరి అనుమతితో ఇంతమొత్తంలో స్కాం సాగింది? ఇప్పటి వరకు బాధిత మహిళలు ఎందుకు ముందుకు రాలేకపోయారు? ఇవన్నీ త్వరలోనే తేలనున్నాయి. ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. దోషులకు శిక్ష పడే వరకు ఈ అంశంపై న్యాయం జరగాలని డ్వాక్రా మహిళలు కోరుతున్నారు.



# మా భూమి.. మా హక్కు..!

- 30 ఏళ్ల తర్వాత భూకబ్జా యత్నం
- భూ వివాదంలో ఓ రాజకీయ నాయకుడి పాత్ర
- సాక్షిగా సంతకం చేసిన అతనే బెదిరింపులకు పాల్పడుతున్నాడు..?
- విలేకర్ల సమావేశంలో భూ బాధితుల గోడు
- మంత్రికి ఫిర్యాదు చేసే అవకాశం
- రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని బాధితుల విజ్ఞప్తి

**పాలేరు - మహా:** కొందరు రాజకీయ నేతలు సామాన్యులను వేధించే దుస్థితి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్‌గూడెంలో చోటుచేసుకుంది .. 30 ఏళ్ల కిందటే కొనుగోలు చేసిన భూమిపై ఓ రాజకీయ నాయకుడు అక్రమంగా హక్కు చెలాయించాలని చూస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక, అప్పట్లో స్వయంగా సాక్షిగా సంతకం చేసిన అతనే ఇప్పుడు భూమి తనదంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ మేరకు గురువారం నాయకన్ గూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు గోడు వెల్లబుచ్చుకున్నారు..

## 30 ఏళ్ల కిందటి లావాదేవీ.. నేడు వివాదం!

కూసుమంచి మండలం నాయకన్‌గూడెం గ్రామంలోని సర్వే నంబర్ 253లో 13 గుంటల ఖాళీ ఇళ్ల స్థలాన్ని 1992లో గుట్టె పకీరయ్య అనే వ్యక్తి విక్రయించాడు. ఈ భూమిని ఏడుగురు నిరుపేదలు కొనుగోలు చేశారు. చిలకబత్తిని విజయ, చిలకబత్తిని రాములు, వీరమల్ల లక్ష్మయ్య, ఎండ్లపల్లి పెద్ద వెంకయ్య, అంబటి శ్రీను, వీరమల్ల శ్రీనివాస్, కొండా వెంకటేష్ తదితరులు ఆయా స్థలాలను 30ఏళ్ళ క్రితం కొనుగోలు చేసి స్వాధీనంకు ప్రయత్నించారు. లావాదేవీ సందర్భంగా అన్ని రకాల స్టాంపు పత్రాలు సిద్ధం చేసుకొని కొన్ని ప్లాట్లను రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారు.

## సాక్షిగా సంతకం చేసిన అతనేం మారిపోయాడు?

ఈ స్థలాల కొనుగోలుకు అప్పట్లో ఓ రాజకీయ నాయకుడు సాక్షిగా సంతకం చేశాడు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గ్రామానికి సమీపంలో జాతీయ రహదారి మంజూరయ్యాక భూముల విలువ పెరిగిందన్న ఉద్దేశంతో, తనకెలాంటి హక్కులు లేని ఈ స్థలాన్ని సొంతం చేసుకునేందుకు ఆ నేత కుట్ర పన్నుతున్నాడు. కొన్నేళ్ల క్రితం తన భార్య పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకొని, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశాడు.

## పోలీసుల మద్దతుతో కొంతకాలం ఊరట

ఆ సమయంలో బాధితులు తాము 30 ఏళ్ల కిందటే భూమిని కొనుగోలు చేసామని, అందుకు అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని చూపించగా, పోలీసులు వారికి మద్దతుగా నిలిచారు. అప్పటి వరకు నిశ్శబ్దంగా ఉన్న ఆ నాయకుడు, పోలీసులు సహకరించరన్న విషయం తెలుసుకున్నాక నేరుగా కోర్టుకు వెళ్లాడు. కేసు విచారణలో ఉన్నందున భూమి భద్రంగా ఉంటుందని బాధితులు అనుకున్నారు. కానీ, తాజాగా ప్రభుత్వం మారిన నేపథ్యంలో తిరిగి తన రాజకీయ బలాన్ని ఉపయోగించి తనకు అనుకూలంగా పరిణామాలు మలచుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు.

## ఇప్పుడేమిటి యత్నాలు?

కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నేపథ్యంలో బాధితులపై మరింత ఒత్తిడి పెరిగింది. ఆ నేత ఇప్పుడు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దగ్గర, కలెక్టర్ వద్ద, గాంధీ భవన్‌లో, సచివాలయంలో మళ్లీ ఫిర్యాదులు చేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మా న్యాయపోరాటానికి అండగా నిలవండి!

"మా జీవిత పొదుపుతో కొన్న భూమిని కొంతమంది అధికార దుర్వినియోగంతో దోచుకోవాలని చూస్తున్నారు. 30 ఏళ్ల క్రితం జరిగిన లావాదేవీకి అన్ని పత్రాలు సాక్ష్యంగా ఉన్నప్పటికీ మాపై కక్షపూరితంగా కుట్రలు పన్నుతున్నారు. మానసికంగా, ఆర్థికంగా మమ్మల్ని నష్టపరిచేందుకు ప్రతి మార్గాన్ని ప్రయత్నిస్తున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఈ వ్యవహారాన్ని స్వయంగా పరిశీలించి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని బాధితులు హృదయవిదారకంగా వినిపిస్తున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి

ఒక పేద కుటుంబం తన హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి రావడం బాధాకరం. ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై దృష్టి సారించి, బాధితులకు న్యాయం చేయాలని ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో ఇలాంటి అక్రమాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ప్రజలు నమ్ముకున్న కొత్త ప్రభుత్వం న్యాయాన్ని నిలబెట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# శర వేగంగా కోదాడ క్రాస్ రోడ్డు

- కరుణగిరి రోడ్డు డివైడర్ల మరమ్మత్తు పనులు
- శ్రీరామనవమి నాటికి పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశం
- రహదారి మరమ్మత్తులతో ఆహ్లాదకర వాతావరణం
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
- ఖమ్మం, ఎదులాపురం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు



**ఖమ్మం - మహా:** ఖమ్మం రూరల్‌లోని కోదాడ క్రాస్ రోడ్డు నుంచి కరుణగిరి వరకు రహదారి, డివైడర్లు దెబ్బతిన్న నేపథ్యంలో, వీటి మరమ్మత్తు పనులను శ్రీరామనవమి నాటికి పూర్తి చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు రోడ్డు, డివైడర్ల రిపేర్ పనులు వేగంగా ప్రారంభమయ్యాయి. పూర్తయిన డివైడర్లపై సెంట్రల్ లైటింగ్, మొక్కల పెంపకం, పెయింటింగ్ వంటి పనులు నిర్వహించాలని మంత్రి తుమ్మల కలెక్టర్, ఎదులాపురం మున్సిపల్ కమిషనర్‌లకు సూచించారు. ఖమ్మం నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని హైదరాబాద్ సిటీ బ్యూటిఫికేషన్ ఇన్‌చార్జి కృష్ణ, ఐఎఫ్ఎస్‌ను కోరారు. భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారి సహా ఖమ్మం పట్టణాన్ని శుభ్రంగా, ఆకర్షణీయంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణ, వాహనదారులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. సుందరీకరణ పనులు పూర్తయిన తర్వాత ఖమ్మం నగరం మరింత ఆకర్షణీయంగా మారుతుందని మంత్రి తుమ్మల విశ్వాసం వ్యక్తం చేశారు.